# ఏపీపీఎస్సీ గ్రూప్ 3 మెయిన్స్

## పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

### పేపర్ 2 : గ్రామీణాభివృద్ధి

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన మొదటి రాష్ట్రం ఏది?

1) బిహార్ 2) గుజరాత్ 3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్

**2.** 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని లక్షణం కానిది ఏది?

1) గ్రామసభ 2) రెండంచెల వ్యవస్థ

3) రాష్ట్ర ఎన్నికల సంఘం 4) స్త్రీలకు సీట్లు రిజర్వ్ చేయడం

**3.** ఒక పంచాయతీలోని పల్లెలో ఎలక్టోరల్ రోల్స్‌లో ఉండేవారిని ఏమంటారు?

1) గ్రామ కౌన్సిల్ 2) గురుకుల్ నిర్ణయ్

3) గ్రామసభ 4) గ్రామోద్యోగ్

**4.** పట్వారీ, పటేల్ వ్యవస్థ ఏ ప్రాంతంలో ఉనికిలో ఉండేది?

1) తెలంగాణ 2) ఆంధ్ర 3) రాయలసీమ 4) అన్నీ

**5.** మున్సబ్, కరణం వ్యవస్థ ఎక్కడ అమల్లో ఉండేది?

1) తెలంగాణ 2) ఆంధ్ర 3) రాయలసీమ 4) అన్నీ

**6.** మన రాష్ట్రంలో 1984 కు ముందు గ్రామాధికారులను ఎలా నియమించారు?

1) గ్రామసభ ద్వారా 2) అర్హతా పరీక్ష ద్వారా

3) వంశపారంపర్యంగా 4) అధిక శిస్తు కట్టేవారిని

**7.** రెవెన్యూ అసిస్టెంట్ పదవికి కావాల్సిన అర్హతలు ఏవి? (సుప్రీంకోర్టు సూచనల ప్రకారం)

1) అభ్యర్థి ఆ జిల్లాకు చెందినవాడై ఉండాలి

2) 18 ఏళ్ల వయసు ఉండాలి

3) కనీస విద్యార్హత పదోతరగతి

4) పైవన్నీ

**8.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మొత్తం పంచాయతీలు ఎన్ని?

1) 21,943 2) 20,673 3) 22,349 4) 24,493

**9.** ఒక మండలంలో ఉన్న పంచాయతీలపై పర్యవేక్షణా బాధ్యతలు ముఖ్యంగా ఎవరివి?

1) ఎమ్మార్వో 2) ఎండీవో 3) ఎంపీపీ 4) సీఈవో

**10.** ఏ వ్యవస్థపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరుగురు జిల్లా పంచాయతీ అధికారులతో కూడిన మరో కమిటీని నియమించింది?

1) ఎమ్మార్వో 2) ఎండీవో 3) గ్రామకార్యదర్శి 4) రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



R-3,4-8-17

**11.** రెవెన్యూ గ్రామాల్లో ఎంతమంది కార్యదర్శులను నియమించాలని జిల్లా పంచాయతీ అధికారులతో కూడిన కమిటీ ప్రభుత్వానికి సూచించింది?

1) 2 2) 3 3) 4 4) 1

**12.** గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ వ్యవహారాలను ఎవరు పర్యవేక్షిస్తారు?

1) వీఆర్‌వో 2) గ్రామ కార్యదర్శి 3) రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ 4) ఎమ్మార్వో

**13.** భూమి, తత్సంబంధిత రికార్డులు వాటి వ్యవహారాలను గ్రామస్థాయిలో నిర్వహించేది ఎవరు?

1) వీఆర్‌వో 2) గ్రామ కార్యదర్శి 3) రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ 4) ఎమ్మార్వో

**14.** పంచాయతీరాజ్ సంస్థల ఆడిటింగ్‌ను ఎవరు నిర్వహిస్తారు?

1) ఆడిటర్ జనరల్ 2) అకౌంటెంట్

3) లోకల్ ఫండ్ ఆడిటర్ 4) సీఏజీ

**15.** మన దేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 1685 2) 1687 3) 1689 4) 1692

**16.** సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1952 2) 1954 3) 1956 4) 1957

**17.** జాతీయ విస్తరణా పథకాన్ని (NES) ఎప్పుడు ప్రారంభించారు?

1) 1953 2) 1954 3) 1955 4) 1956

**18.** జి.వి.కె.రావు కమిటీ ఎప్పుడు ఏర్పడింది?

1) 1983 2) 1984 3) 1985 4) 1986

**19.** మన రాష్ట్రంలో పంచాయతీ సమితుల స్థానంలో మండల వ్యవస్థను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1983 2) 1984 3) 1985 4) 1986

**20.** జి.వి.కె.రావు కమిటీ ప్రధాన సిఫారసులు ఏవి?

1) అభివృద్ధి విధానాల రూపకల్పన, అమలుకు జిల్లాను ప్రధాన యూనిట్‌గా పరిగణించాలి.

2) పేదరిక నిర్మూలన పథకాల్లో పంచాయతీలు క్రియాశీలకంగా వ్యవహరించేలా చూడాలి.

3) గడువు ప్రకారం ఎన్నికలు జరపాలి.

4) పైవన్నీ

**21.** ఏ కమిటీ జి.వి.కె.రావు కమిటీ సూచనలను అంగీకరించి, ఆమోదించింది?

1) ఎల్.ఎం. సింఘ్వీ 2) పి.కె. తుంగన్ 3) సర్కారియా 4) రంగరాజన్

**22.** ప్రతి గ్రామానికి గ్రామ పంచాయతీ తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) ఎల్.ఎం. సింఘ్వీ 2) ఎ.ఆర్.సి. 3) జి.వి.కె. రావు 4) తుంగన్

**23.** ఎల్.ఎం.సింఘ్వీ కమిటీని నాటి ప్రధాని రాజీవ్ గాంధీ ఏ అంశంపై నియమించారు?

1) పంచాయతీరాజ్ 2) పట్టణ పరిపాలన

3) పాలనా సంస్కరణలు 4) పంచాయతీల ఆర్థిక మూలాలు

**24.** పంచాయతీ వ్యవస్థ పటిష్ఠంగా అమల్లో ఉన్న రాష్ట్రం ఏది?

1) బిహార్ 2) ఆంధ్రప్రదేశ్ 3) పశ్చిమ్ బంగ 4) కేరళ

**25.** మన దేశంలో మొత్తం ఎన్ని రకాల పట్టణ, స్థానిక ప్రభుత్వాలు కనిపిస్తాయి?

1) 5 2) 8 3) 3 4) 6

**26.** జిల్లా పరిపాలనలో కీలకమైన కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?

1) 1772 2) 1775 3) 1779 4) 1793

**27.** సామాజిక అభివృద్ధి పథకాల్లో ప్రాథమిక యూనిట్ ఏది?

1) గ్రామం 2) బ్లాకు 3) జిల్లా 4) రెవెన్యూ డివిజన్

**28.** మన దేశంలో నాలుగంచెల పంచాయతీ వ్యవస్థ అమల్లో ఉన్న రాష్ట్రాలేవి?

1) జమ్మూ కశ్మీర్, మణిపూర్ 2) కర్ణాటక, కేరళ

3) బిహార్, పశ్చిమ్ బంగ 4) గుజరాత్, మహారాష్ట్ర

**29.** స్థానిక స్వపరిపాలనా (73వ రాజ్యాంగ సవరణ) చట్టం వర్తించని రాష్ట్రాలు ఏవి?

1) జమ్మూ కశ్మీర్ 2) మేఘాలయ, మిజోరం

3) నాగాలాండ్ 4) అన్నీ

**30.** గ్రామసభలోని సభ్యులు ఎవరు?

1) గ్రామంలోని ప్రజలందరూ 2) పంచాయతీ సభ్యులు

3) గ్రామంలోని ఓటర్లందరూ 4) గ్రామ పెద్దలందరూ

**31.** స్థానిక సంస్థలకు సంబంధించిన మొదటి తీర్మానమేది?

1) రిప్పన్ తీర్మానం 2) మేయో తీర్మానం

3) డల్హౌసీ తీర్మానం 4) లిట్టన్ తీర్మానం

**32.** మొదటి నగరపాలక సంస్థలను ఏ నగరంలో స్థాపించారు?

1) బొంబాయి 2) కలకత్తా 3) విజయవాడ 4) మద్రాస్

**33.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ నియామక ఉద్దేశం ఏమిటి?

1) పంచాయతీల అభివృద్ధి

2) వికేంద్రీకృత పాలన

3) జాతీయాభివృద్ధి పథక రచన కోసం

4) సమాజాభివృద్ధి, సామాజిక విస్తరణ సేవా పథకం

**34.** మన దేశంలో రోజువారీ కూలీపై ఆధారపడిన వారి శాతం అధికంగా ఉన్న రాష్ట్రాన్ని గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు 3) బిహార్ 4) కేరళ

**35.** రోజువారీ కూలీపై తక్కువగా ఆధారపడినవారు ఉన్న రాష్ట్రం ఏది?

1) గోవా 2) చండీగఢ్ 3) నాగాలాండ్ 4) తమిళనాడు

**36.** సేద్య భూమికి అన్ని రకాల నీటిపారుదల వసతులు అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

1) కేరళ 2) తమిళనాడు 3) పంజాబ్ 4) ఆంధ్రప్రదేశ్

www.eenadupratibha.net

**37.** మన దేశంలో ప్రభుత్వ ఉద్యోగులు అధిక శాతంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) పశ్చిమ్ బంగ 3) హిమాచల్‌ప్రదేశ్ 4) మహారాష్ట్ర

**38.** ప్రభుత్వ ఉద్యోగులు అల్ప శాతంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) పశ్చిమ్ బంగ 3) హిమాచల్‌ప్రదేశ్ 4) మహారాష్ట్ర

**39.** ఆదాయ అసమానతలు అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

1) హరియాణా 2) రాజస్థాన్ 3) పంజాబ్ 4) బిహార్

**40.** ఆదాయ అసమానతలు (ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో) తక్కువగా ఉన్న రాష్ట్రం?

1) బిహార్ 2) రాజస్థాన్ 3) చత్తీస్‌గఢ్ 4) కేరళ

**41.** గ్రామీణ నిరుద్యోగం అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

1) కేరళ 2) ఆంధ్రప్రదేశ్ 3) రాజస్థాన్ 4) బిహార్

**42.** పట్టణ నిరుద్యోగులు అధికంగా ఉన్న రాష్ట్రమేది?

1) కేరళ 2) రాజస్థాన్ 3) బిహార్ 4) మధ్యప్రదేశ్

**43.** మనదేశంలో నిరుద్యోగులు అధికంగా ఉన్న రాష్ట్రమేది?

1) బిహార్ 2) మహారాష్ట్ర 3) పంజాబ్ 4) కేరళ

**44.** అన్నిరకాలుగా నిరుద్యోగిత తక్కువగా ఉన్న రాష్ట్రమేది?

1) కేరళ 2) హిమాచల్‌ప్రదేశ్ 3) గుజరాత్ 4) కర్ణాటక

**45.** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధిని కల్పించే సంఘటిత రంగంలో ఉన్న సంస్థల సంఖ్య ఎంత?

1) 9244 2) 8244 3) 7244 4) 6244

**46.** ఆంధ్రప్రదేశ్‌లో సంఘటిత రంగంలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య?

1) 7.6 లక్షలు 2) 8.6 లక్షలు 3) 9.6 లక్షలు 4) 10.6 లక్షలు

**47.** మన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య ఎంత?

1) 6.04 లక్షలు 2) 6.92 లక్షలు 3) 5.04 లక్షలు 4) 5.82 లక్షలు

**48.** మన రాష్ట్రంలోని ప్రైవేట్ సంస్థల సంఖ్య 2774, ప్రభుత్వ రంగంలోని సంస్థల సంఖ్య 6,470 అయితే ప్రైవేట్ రంగంలోని సంఘటిత రంగ కార్మికుల సంఖ్య ఎంత?

1) 3.56 లక్షలు 2) 2.56 లక్షలు 3) 4.56 లక్షలు 4) 3.32 లక్షలు

**49.** మన దేశంలో లేబర్ ఫోర్స్‌లోని పురుషుల శాతం?

1) 74.4% 2) 25.8% 3) 64.3% 4) 35.9%

**50.** మన దేశ లేబర్ ఫోర్స్‌లో స్త్రీల శాతమెంత?

1) 74.4% 2) 25.8% 3) 71.4% 4) 23.8%

**51.** మన దేశంలో ఉన్న నిరుద్యోగ రేటు మొత్తం ఎంత?

1) 7.7% 2) 4.9% 3) 5.5% 4) 4.7%

**52.** గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగ రేటు శాతం ఎంత?

1) 7.7% 2) 4.9% 3) 5.5% 4) 4.7%

**53.** ఎన్.ఎస్.ఎస్.ఒ. 68వ రౌండ్ ప్రకారం మన దేశంలో స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్న వారి సంఖ్య ఎంత?

1) 40% 2) 46% 3) 51% 4) 60%

**54.** భారతదేశంలో రోజువారీ కూలీల శాతం ఎంత?

1) 34% 2) 44% 3) 48% 4) 54%

**55.** గ్రామాల్లో నెలసరి వేతనం పొందే వారి శాతం ఎంత?

1) 41.4% 2) 7.3% 3) 27.3% 4) 17.3%

**56.** పట్టణాల్లో నెలసరి జీతం పొందే వారి శాతం ఎంత?

1) 41.4% 2) 7.3% 3) 27.3% 4) 17.3%

**57.** పట్టణాల్లో ఒక వ్యక్తి సగటు రోజువారీ సంపాదన ఎంత?

1) రూ. 232 2) రూ. 365 3) రూ. 249 4) రూ. 156

**58.** గ్రామీణ ప్రాంతంలో ఒక వ్యక్తి సగటు రోజువారీ సంపాదన ఎంత?

1) రూ. 232 2) రూ. 365 3) రూ. 249 4) రూ. 156

**59.** పార్లమెంట్ చట్టం ద్వారా ప్రవేశపెట్టిన, దేశవ్యాప్తంగా అమలవుతోన్న పథకం ఏది?

1) MGNRES 2) CDP 3) NES 4) FWP

**60.** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన దేశంలో ఎన్ని జిల్లాల్లో అమల్లో ఉంది?

1) 580 2) 600 3) 619 4) 640

**61.** MGNRES కింద అర్హులైన వారికి ప్రభుత్వం ఏడాదికి ఎన్ని పని దినాలు కల్పిస్తుంది?

1) 100 2) 125 3) 145 4) 160

**62.** MGNRES కింద చేపట్టే పనులు ఏవి?

1) చెరువుల తవ్వకం

2) రోడ్ల నిర్మాణం

3) వరద నివారణ కట్టలు

4) పైవన్నీ

**63.** కిందివాటిలో MGNRES కు సంబంధించిన అంశాలు ఏవి?

1) భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు చేపట్టడం

2) కరవు నివారణ పనులు చేపట్టడం

3) 15 రోజులకు ఒకసారి పోస్టాఫీసు ద్వారా వేతనాలు చెల్లించడం

4) పైవన్నీ

**64.** MGNRES కూలీ రేట్లు ఎలా నిర్ణయిస్తారు?

1) పార్లమెంట్ చట్టం ద్వారా

2) ప్రతి ద్రవ్యోల్బణం ఆధారంగా

3) CPI సూచీ ఆధారంగా

4) కేంద్ర మంత్రి మండలి నిర్ణయంతో

**65.** MGNRES పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో చెల్లిస్తున్న కూలీ రేటు ఎంత?

1) రూ. 137 2) రూ. 149 3) రూ. 159 4) రూ. 175

**66.** MGNRES ద్వారా దేశంలో అత్యధిక కూలీ రేటు చెల్లిస్తున్న రాష్ట్రం ఏది?

1) హరియాణా 2) పంజాబ్ 3) గుజరాత్ 4) గోవా

**67.** MGNRES ద్వారా అత్యల్ప కూలీ రేటు చెల్లిస్తున్న రాష్ట్రం ఏది?

1) ఒడిశా 2) పశ్చిమ్ బంగ 3) ఈశాన్య రాష్ట్రాలు 4) బిహార్

**68.** MGNRES చట్టం ప్రకారం కిందివాటిలో ఏది సత్యం?

1) ఈ పథకం అమలుకయ్యే ఖర్చులో 90% కేంద్రం, 10% రాష్ట్రం భరిస్తాయి.

2) పథకం అమలు బాధ్యత మాత్రం రాష్ట్రాలదే

3) ఈ పథకం కింద పని అడిగినవారికి తప్పనిసరిగా పని కల్పించాల్సిందే

4) పైవన్నీ

**69.** MGNRES లో విలీనమైన పథకాలు ఏవి?

1) FWP (1977) 2) NFWP (2004)

3) SGRY (2001) 4) అన్నీ

**70.** MGNRES పథకం రూపకల్పనలో ఎవరు కీలక పాత్ర పోషించారు?

1) డ్రేజ్ 2) కీన్స్ 3) రాజీవ్ మహర్షి 4) చతుర్వేది

**71.** MGNRES లోని ఫిర్యాదులను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్ సెంటర్ నంబరు ఎంత?

1) 1800 – 200 – 4455 2) 1800 – 300 – 4455

3) 1800 – 100 – 4455 4) 1800 – 306 – 4455

**72.** నిరుపేదలు సమగ్రంగా అభివృద్ధి చెందేందుకు రూపొందించిన పథకం ఏది?

1) ఉన్నత 2) భారతి 3) అభివృద్ధి 4) ఉచ్ఛతర్

**73.** ఏ పథకాన్ని అమలుచేసే క్రమంలో 'పాప్ పూరెస్ట్ ఆఫ్ ది పూర్' గా పిలిచే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు?

1) ఉన్నత 2) భారతి 3) అభివృద్ధి 4) ఉచ్ఛతర్

**74.** ఉన్నత పథకం ద్వారా గుర్తించిన కుటుంబ ఆదాయం మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఎంత వృద్ధి సాధించాలి?

1) 12,000 2) 40,000 3) 80,000 4) 1,20,000

**75.** సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (SERP) లక్ష్యాలు ఏవి?

1) మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం

2) అందరికీ ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం అందించడం

3) వ్యవసాయం, వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి కల్పించడం

4) పైవన్నీ

**76.** SERP లో భాగంగా SHG లకు వడ్డీలేని రుణాలను ఎప్పటి నుంచి అందిస్తున్నారు?

1) 2012, జనవరి 1 2) 2013, జనవరి 1 3) 2014, జనవరి 1 4) 2015, జనవరి 1

**77.** మీ ఇంటికి మీ భూమి పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2014, ఆగస్టు 8
2) 2015, ఆగస్టు 10
3) 2014, నవంబరు 14
4) 2015, డిసెంబరు 10

**78.** రాష్ట్రంలో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2016, అక్టోబరు 2
2) 2015, అక్టోబరు 2
3) 2014, అక్టోబరు 2
4) 2014, ఆగస్టు 15

**79.** అన్న క్యాంటీన్ల పథకానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) రూ. 5 కే పేదవారికి అల్పాహారం ఉదయం అందిస్తుంది.
2) రూ. 10 లకు మధ్యాహ్న భోజనం అందిస్తుంది.
3) రూ. 7. 50 పై.లకు రాత్రి భోజనం అందిస్తుంది
4) వీటిని అక్షయ పాత్ర అనే సంస్థ నిర్వహిస్తుంది.

**80.** మన రాష్ట్రంలో 2015, ఏప్రిల్ 2న ఏ పథకాన్ని ప్రారంభించారు?

1) ఆహార రవాణా
2) ప్రత్యేక ఆహార భద్రతా పథకం
3) అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి
4) పైవన్నీ

**81.** 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పథకానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఈ పథకాన్ని 2014, అక్టోబరు 2న ప్రారంభించారు.
2) 20 లీటర్ల పరిశుభ్రమైన తాగునీటిని రూ. 2 లకే అందిస్తున్నారు.
3) దీని పైలట్ ప్రాజెక్టును తొలుత కృష్ణా జిల్లాలో ప్రారంభించారు
4) పైవన్నీ

**82.** రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల కోసం ఉద్దేశించిన 'చంద్రన్న బీమా' పథకాన్ని ఎక్కడ ప్రారంభించారు?

1) తిరుపతి
2) అమరావతి
3) రాజమండ్రి
4) శ్రీకాకుళం

**83.** జన్మభూమి – మా ఊరు పథకానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) మొదటి దశలో 12,676 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు
2) రాష్ట్రవ్యాప్తంగా 90% గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు
3) మూడో దశలో ఒక్కో జిల్లాకు రూ. కోటి చొప్పున కేటాయించారు
4) పైవన్నీ

**84.** LED బల్బుల పథకం కింద రాష్ట్రంలో ఇప్పటి వరకు కేటాయించిన బల్బుల సంఖ్య ఎంత? (కోట్లలో)

1) 1.92
2) 2.15
3) 2.92
4) 3.15

**85.** మన రాష్ట్రానికి ముఖ్యమైందిగా భావిస్తోన్న పోలవరం ప్రాజెక్టును ఎప్పటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించారు?

1) 2019 జూన్
2) 2018 జూన్
3) 2018 డిసెంబరు
4) 2019 డిసెంబరు

86. ఆంధ్రప్రదేశ్‌లో ఆధునికీకరణ చేసే డెల్టా కింద ఉన్న ఆయకట్టును గుర్తించండి. (లక్షల ఎకరాల్లో)

1) 36,46,054    2) 40,36,054    3) 46,36,054    4) 30,46,054

87. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయితే కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది?

1) 2    2) 3    3) 1.5    4) 2.5

88. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా లబ్ధి పొందే జిల్లాలు ఏవి?

1) శ్రీకాకుళం    2) విజయనగరం    3) విశాఖ    4) అన్నీ

89. AIBP ద్వారా మన రాష్ట్రంలో ఎన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కేంద్రం సహకరిస్తుంది?

1) 9    2) 8    3) 17    4) 15

90. 2015 అక్టోబరు నాటికి పూర్తయిన ప్రాజెక్టులు ఏవి?

1) అన్నమయ్య, సోమశిల, మడ్డువలస ప్రాజెక్టులు

2) వంశధార ఫేజ్-1, ఫేజ్-2 ప్రాజెక్టులు

3) స్వర్ణముఖి, వెలిగల్లు ప్రాజెక్టులు

4) పైవన్నీ

91. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు ఏవి?

1) ఎర్రకాల్వ, మద్దిగెడ్డ, గుండ్లకమ్మ ప్రాజెక్టులు

2) ముసురుమిల్లి, తడపల్లి బ్యారేజీ, తాడిపూడి ప్రాజెక్టులు

3) తారకరామ తీర్థసాగరం, పుష్కర ప్రాజెక్టులు

4) పైవన్నీ

92. జాతీయ హోదా పొందిన ప్రాజెక్టు ఏది?

1) పోలవరం    2) నాగార్జునసాగర్    3) తోటపల్లి బ్యారేజ్    4) హంద్రీనీవా

93. 17 ప్రాజెక్టుల కింద నీటిపారుదల సామర్థ్యమున్న భూమి ఎన్ని లక్షల హెక్టార్లు ఉంది?

1) 4.35    2) 5.35    3) 4.50    4) 4.75

94. ఇంతవరకూ పూర్తయిన ప్రాజెక్టుల నీటి సామర్థ్యం ఎంత? (లక్షల హెక్టార్లలో)

1) 3.9    2) 2.3    3) 2.9    4) 3.3

95. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మొత్తం చెరువులు ఎన్ని?

1) 40,817    2) 35,817    3) 30,517    4) 28,517

96. రాష్ట్రంలో ఎన్ని చెరువులను పునరుద్ధరించాలని లక్ష్యంగా నిర్ణయించారు?

1) 500    2) 675    3) 975    4) 1175

97. 2006 – 07 గణాంకాల ప్రకారం చిన్న నీటిపారుదల వసతుల సంఖ్య ఎంత?

1) 3,76,617    2) 3,21,203    3) 2,18,801    4) 9,72,496

98. భూగర్భ జలాల క్రమబద్ధీకరణ విధానం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1987    2) 1989    3) 1991    4) 1995

www.eenadupratibha.net

**99.** భూగర్భ జలాల అభివృద్ధి, నిర్వహణకు నోడల్ ఏజెన్సీగా ఎవరు పని చేస్తారు?

1) గనుల శాఖ 2) పరిశ్రమల శాఖ 3) భూగర్భ జలశాఖ 4) ఆర్థిక శాఖ

**100.** 'కమ్యూనిటీ బేస్డ్ గ్రౌండ్ వాటర్ మేనేజ్‌మెంట్' (CBGWM) ద్వారా భూగర్భ జలాలను/ అభివృద్ధిని ఎవరు నిర్వహిస్తున్నారు?

1) గ్రామ పంచాయతీ 2) జిల్లా పరిషత్

3) రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ 4) భూగర్భ జల శాఖ

**101.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎన్ని జల విభాజక క్షేత్రాలుగా విభజించారు?

1) 636 2) 726 3) 786 4) 836

**102.** హరివాణాల్లో అధిక దోపిడీకి గురవుతున్నవి ఎన్ని?

1) 56 2) 14 3) 52 4) 614

**103.** సురక్షితమైన హరివాణాల సంఖ్య ఎంత?

1) 56 2) 14 3) 52 4) 614

**104.** ఏపీ మాక్స్ చట్టం – 1995లో లేనిది ఏది?

1) సహకార సంఘంలో ప్రభుత్వ జోక్యం

2) సభ్యులకు నిబంధనలను రూపొందించే అధికారం

3) ప్రభుత్వం వాటాలు పెట్టేందుకు

4) ఎన్నికల సంఘంలో రొటేషన్ పద్ధతి

**105.** రాష్ట్రంలో సహకార బ్యాంకులకు శిఖరాగ్ర సంస్థ ఏది?

1) సహకార కేంద్ర బ్యాంకు 2) ఆప్కాబ్

3) నాబార్డు 4) ఆర్‌బీఐ

**106.** 'సహకార ఉద్యమ ధ్రువతార' అని ఎవరిని పిలుస్తారు?

1) వావిలాల గోపాలకృష్ణయ్య 2) పట్టాభి సీతారామయ్య

3) వైకుంఠలాల్ బాయి మెహతా 4) దుర్గేశ్ నందిని

**107.** ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంస్థల వ్యవస్థీకరణలో ఎన్ని అంచెలు ఉంటాయి?

1) 6 2) 5 3) 4 4) 3

**108.** 2001 – 02తో పోలిస్తే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాల సంఖ్య ఎలా ఉంది?

1) తగ్గింది 2) పెరిగింది 3) స్థిరం 4) చెప్పలేం

**109.** ఆంధ్ర రైతులు సంస్థాపరమైన పరపతిని దేన్నుంచి పొందుతారు?

1) వాణిజ్య బ్యాంకులు

2) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

3) ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులు

4) పైవన్నీ

**110.** పరస్పర సహాయ సహకార సంఘాల చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ఎప్పుడు ఆమోదించింది?

1) 1995 2) 1998 3) 2005 4) 2006

**111.** 2010 – 11లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బట్వాడా చేసిన పంట రుణాల మొత్తంలో సహకార బ్యాంకులు బట్వాడా చేసిన పంట రుణాల శాతమెంత?

1) 18.18% 2) 20.26% 3) 19.38% 4) 23.26%

**112.** 2010 – 11లో ఏపీలో బట్వాడా చేసిన మొత్తం రుణాల్లో వాణిజ్య బ్యాంకులు బట్వాడా చేసిన మొత్తం ఎంత శాతానికి సమానం?

1) 29.20% 2) 49.20% 3) 59.20% 4) 73.20%

**113.** ఏపీ రాష్ట్ర సహకార గ్రామీణ నీటిపారుదల కార్పొరేషన్ చేపట్టిన వ్యవసాయ రంగ సంబంధిత పనులేవి?

1) ఉపరితల, లోతు బావుల డ్రిల్లింగ్ 2) ఎత్తిపోతల పథకాలు

3) చెక్‌డ్యామ్‌ల నిర్మాణం 4) అన్నీ

**114.** ఆంధ్రప్రదేశ్‌లో 1993లో హైదరాబాద్, విజయవాడల్లో నెలకొల్పిన రెండు సహకార ట్రైబ్యునల్స్‌కు తోడుగా 2003లో మరో రెండింటిని ఎక్కడ నెలకొల్పారు?

1) వరంగల్, కరీంనగర్ 2) వరంగల్, విశాఖపట్నం

3) కడప, కరీంనగర్ 4) విశాఖపట్నం, తిరుపతి

**115.** హైదరాబాద్ సహకార బీమా కంపెనీని ఎప్పుడు ప్రభుత్వ యాజమాన్యం పరిధిలోకి తెచ్చారు?

1) 1976 2) 1966 3) 1956 4) 1949

**116.** భారతదేశంలో భారీ తరహా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలకు, సహకార సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందించే సంస్థ ఏది?

1) IDBI 2) IFCI 3) ICICI 4) RBI

**117.** ఉజ్వల పథకానికి సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?

1) మనుషుల అక్రమ తరలింపు బాధితులను రక్షించి, వారికి పునరావాసం కల్పించడం

2) ఉజ్వల హోమ్‌లను స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్నాయి

3) ఈ పథకానికి కేంద్రం నిధులు అందిస్తోంది.

4) పైవన్నీ సరైనవే

**118.** ప్రభుత్వం మహిళలను గృహ హింస నుంచి రక్షించేందుకు ఏ సంవత్సరంలో చట్టాన్ని రూపొందించింది?

1) 2005 2) 2006 3) 2004 4) 2003

**119.** సమగ్ర శిశు వికాస పథకం – ICDS కు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) ఇది అతిపెద్ద కేంద్ర ప్రాయోజిత పథకం

2) ఇది అతిపెద్ద రాష్ట్ర ప్రాయోజిత పథకం

3) శిశువులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది

4) పైవన్నీ

**120.** బాలికా శిశు సంరక్షణ పథకానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) 2005 ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చింది

2) బాలికా శిశు సాధికారత సాధించడం లక్ష్యం

3) వారి హక్కుల సంరక్షణ ద్వారా లైంగిక వివక్షను అరికట్టడం

4) పైవన్నీ

**121.** కిందివాటిలో ఎన్‌టీఆర్ విద్యోన్నతి పథకం ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) 250 మంది ఎస్సీ విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యకు శిక్షణ ఇప్పించడం

2) 250 మంది ఎస్టీ విద్యార్థులకు వైద్య విద్య అందించడం

3) 250 మంది ఎస్సీ విద్యార్థులకు సివిల్ సర్వీస్ పరీక్షలకు శిక్షణ ఇప్పించడం

4) పైవన్నీ

**122.** 2015 – 16 నాటికి రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం ఎన్ని హాస్టళ్లను నిర్వహిస్తున్నారు?

1) 1359 2) 1259 3) 1976 4) 509

**123.** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థను ఎప్పుడు నెలకొల్పారు?

1) 1974 2) 1976 3) 1980 4) 1984

**124.** దుల్హన్ పథకాన్ని ఎవరి ప్రయోజనార్థం రూపొందించారు?

1) బీసీ 2) ఎస్సీ 3) ఎస్టీ 4) మైనారిటీలు

**125.** కింద తెలిపిన ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్లు వేర్వేరుగా ఏర్పడ్డాయి?

1) 85 2) 89 3) 92 4) 94

**126.** మైనారిటీ వర్గాలకు చెందిన వితంతువులు, విడాకులు పొందినవారు, వికలాంగులు, దాడులకు గురైనవారు ఏ పథకం ద్వారా సహాయం పొందుతారు?

1) దుల్హన్ 2) తత్కాల్ 3) ఆదరణ 4) చేయూత

**127.** గ్రామ పంచాయతీకి సమకూరే ఆదాయ వనరులకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) సొంత వనరులు 2) ప్రభుత్వ కేటాయింపులు

3) ప్రభుత్వ గ్రాంట్లు 4) అన్నీ

**128.** గ్రామ పంచాయతీలు ఐచ్ఛికంగా విధించే పన్నులకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) వ్యవసాయ భూములపై పన్ను 2) ప్రభుత్వ ఆస్తులపై పన్ను

3) ఖాళీ స్థలాలపై పన్ను 4) అన్నీ

**129.** గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా విధించే పన్నులకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) ఇంటి పన్ను 2) కాటా రుసుం 3) ప్రకటనలపై పన్ను 4) అన్నీ

**130.** గ్రామ పంచాయతీలకు వచ్చే పన్నేతర ఆదాయాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) బందెలదొడ్డి ఫీజు

2) ఇంటి పన్ను

3) నీటిపంపులపై ఫీజు

4) గృహనిర్మాణాల లేఔటు అనుమతి మంజూరు ఫీజు

**131.** 73వ రాజ్యాంగ సవరణను అనుసరించి జనాభాను బట్టి పంచాయతీరాజ్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఎవరి సిఫారసుల ప్రకారం నిధులు మంజూరు చేస్తుంది?

1) రాష్ట్ర ఆర్థిక సంఘం 2) కేంద్ర ఆర్థిక సంఘం

3) కేంద్ర ప్రణాళికా సంఘం 4) రాష్ట్ర రెవెన్యూ బోర్డు

**132.** ఏ సంఘం సిఫారసుల మేరకు గ్రామ పంచాయతీ జనాభాను బట్టి ఏటా కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది?

1) రాష్ట్ర ఆర్థిక సంఘం
2) ప్రణాళికా సంఘం
3) కేంద్ర ఆర్థిక సంఘం
4) ఏదీకాదు

**133.** కిందివాటిలో గ్రామ పంచాయతీల పన్నేతర ఆదాయాలు కానిది?

1) లైబ్రరీ సెస్
2) లైసెన్స్ ఫీజులు
3) రహదారి రుసుములు
4) ధ్రువపత్రాలపై రుసుములు

**134.** గ్రామ పంచాయతీలోని ఇసుక, మట్టి లాంటి వాటి రవాణా నిమిత్తం రవాణాదారులు చెల్లించే సీనరేజి సొమ్ములో గ్రామ పంచాయతీలకు వచ్చే వాటా ఎంత శాతం?

1) 50%
2) 33%
3) 25%
4) 40%

**135.** గ్రామపంచాయతీకి జమయ్యే ఆదాయాలన్నింటినీ ............ గా పిలుస్తారు/ వ్యవహరిస్తారు.

1) ప్రభుత్వ గ్రాంట్లు
2) సాధారణ నిధి
3) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్
4) ఏదీకాదు

**136.** ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక పంచాయతీకి వచ్చే మొత్తం ఆదాయంలో రోడ్లు, డ్రైన్ల నిర్వహణ కోసం ఎంత శాతం సాధారణంగా కేటాయిస్తారు?

1) 15%
2) 20%
3) 25%
4) 30%

**137.** ప్రతి సంవత్సరం ఏ తేదీ లోపల పంచాయతీ కార్యదర్శి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను గ్రామ పంచాయతీ ముందుంచాలి?

1) నవంబరు 15
2) ఆగస్టు 15
3) ఏప్రిల్ 15
4) మే 15

**138.** గ్రామ పంచాయతీ పరిధిలో సినిమా హాలు లేదా ఏదైనా శాశ్వత ప్రదర్శనశాల ఉన్నట్లయితే వారు చెల్లించే వినోద పన్నులో గ్రామ పంచాయతీకి లభించేది?

1) 35%
2) 45%
3) 60%
4) 50%

**139.** మౌలిక సదుపాయాలు కల్పించడానికి 'గ్రామీణ సంపూర్ణ రోజ్‌గార్ యోజన' కింద కేంద్ర ప్రభుత్వం ఎవరికి గ్రాంట్లు మంజూరు చేస్తుంది?

1) గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజల కోసం
2) పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజల కోసం
3) ఆర్థికంగా వెనుకబడిన ప్రజల కోసం
4) నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించడం కోసం

**140.** కింది ఆదాయ వనరుల్లో దేన్నుంచి గ్రామ పంచాయతీకి ఎక్కువ ఆదాయం వస్తుంది?

1) రుసుములు
2) పన్నులు
3) విరాళాలు
4) గ్రాంట్లు

**141.** సీనరేజి ఫీజును గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు వరుసగా ఏ క్రమంలో పంచుకుంటాయి?

1) 25 : 25 : 50
2) 25 : 50 : 25
3) 50 : 25 : 25
4) 33 : 33 : 34

**142.** గ్రామ పంచాయతీకి సంబంధించిన రసీదు పుస్తకాలు ఎవరి దగ్గర ఉంటాయి?

1) సర్పంచ్
2) ఉప సర్పంచ్
3) పంచాయతీ కార్యదర్శి
4) అకౌంటెంట్

**143.** కిందివారిలో గ్రామపంచాయతీ బడ్జెట్‌ను ఎవరు రూపొందిస్తారు?

1) సర్పంచ్ 2) గ్రామసభ 3) ఎండీవో 4) పంచాయతీ కార్యదర్శి

**144.** గ్రామ పంచాయతీ బడ్జెట్‌ను ఎవరు ఆమోదిస్తారు?

1) కార్యదర్శి 2) సర్పంచ్ 3) గ్రామ పంచాయతీ 4) గ్రామ సభ్యులు

**145.** పర్సనల్ డిపాజిట్ అకౌంట్ ఎవరి పేరుతో ప్రారంభిస్తారు / తెరుస్తారు?

1) సర్పంచ్ 2) సంబంధిత కార్యనిర్వహణాధికారి

3) మండల అభివృద్ధి అధికారి 4) మండలాధ్యక్షుడు

**146.** "ఇరుసాల్ నామా రిజిస్టరు"కు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?

1) బిల్ కలెక్టర్ రోజువారీ వసూలును నమోదు చేసే రిజిస్టర్

2) బకాయిల రిజిస్టర్

3) పంచాయతీ ఖర్చుల రిజిస్టర్

4) ఆదాయపు రిజిస్టర్

**147.** 'నగదు పుస్తకం' అనేది ..........?

1) తొలిపద్దు పుస్తకం 2) తుదిపద్దు పుస్తకం

3) ఆర్థిక వ్యవహారాల పుస్తకం 4) అన్నీ

**148.** ఎదురు పద్దును ఏ పుస్తకంలో నమోదు చేస్తారు?

1) సాధారణ నగదు పుస్తకం 2) రెండు వరుసల నగదు చిట్టా

3) మూడు వరుసల నగదు చిట్టా 4) అంకణా

**149.** కిందివాటిలో ఏ ఖాతా డెబిట్ లేదా క్రెడిట్ నిల్వలను చూపుతుంది?

1) అప్పు ఖాతా 2) అమ్మకాల ఖాతా

3) వచ్చిన డిస్కౌంట్ ఖాతా 4) వర్తకపు ఖర్చు ఖాతా

**150.** స్థిర ఆస్తులను, ప్రస్తుత ఆస్తులను విడిగా చూపే భావన ఏది?

1) ప్రత్యేక సంఘటన 2) గతిశీల సంస్థ భావన

3) ఏకరూపత 4) కాల భావన

## KEY

1-1; 2-2; 3-3; 4-1; 5-2; 6-3; 7-4; 8-1; 9-2; 10-3; 11-1; 12-2; 13-1; 14-3; 15-2; 16-1; 17-1; 18-3; 19-4; 20-4; 21-2; 22-2; 23-1; 24-3; 25-2; 26-1; 27-2; 28-3; 29-4; 30-3; 31-2; 32-4; 33-4; 34-2; 35-3; 36-2; 37-3; 38-2; 39-1; 40-1; 41-1; 42-3; 43-4; 44-3; 45-1; 46-2; 47-1; 48-2; 49-1; 50-2; 51-2; 52-4; 53-3; 54-1; 55-2; 56-1; 57-2; 58-1; 59-1; 60-3; 61-1; 62-4; 63-4; 64-3; 65-2; 66-1; 67-3; 68-4; 69-4; 70-1; 71-1; 72-1; 73-1; 74-4; 75-4; 76-1; 77-2; 78-3; 79-2; 80-2; 81-3; 82-1; 83-4; 84-1; 85-2; 86-3; 87-1; 88-4; 89-3; 90-4; 91-4; 92-1; 93-2; 94-3; 95-1; 96-3; 97-4; 98-1; 99-3; 100-4; 101-2; 102-1; 103-4; 104-1; 105-2; 106-3; 107-4; 108-1; 109-4; 110-1; 111-1; 112-4; 113-4; 114-2; 115-3; 116-2; 117-4; 118-1; 119-1; 120-4; 121-3; 122-2; 123-1; 124-4; 125-2; 126-2; 127-4; 128-4; 129-4; 130-2; 131-1; 132-3; 133-1; 134-3; 135-2; 136-2; 137-1; 138-3; 139-1; 140-4; 141-2; 142-3; 143-4; 144-3; 145-2; 146-1; 147-2; 148-3; 149-1; 150-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞ ఇన్‌స్టిట్యూట్‌కి చెందిన నిపుణులు రూపొందించారు)**



www.eenadupratibha.net